# ప్రజాజ్యోతి

# మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి జోగులాంబ నారాయణపేట

బుధవారం 19 నవంబర్ 2025 | పేజీలు : 10




## పత్తి పంటకు మద్దతుధర 8110రూపాయలు చెల్లించాలి

- స్లాట్ ద్వారా పత్తి కేవలం 7క్వింటాలు కొనుగోలు
- నిబంధన, దిగుమతి సుంకం ఎత్తివేయాలి
- పత్తి రైతులకు బాసటగా పోరుబాట చేపట్టిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

2లో

బిఆర్‌ఎస్ రాష్ట పార్టీ పిలుపు మేరకు పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తీర్చాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పెద్దమందడి మండలం వెల్టూరు ఎస్‌ఎస్వి కాటన్ మిల్లు దగ్గర మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పత్తి రైతులు, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులతో కలసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల పత్తి పంట సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయి రోడ్లు ఎక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా 50లక్షల ఎకరాలలో పత్తి సాగు చేశారని అకస్మాత్తుగా సిసిఐ కేంద్రాలు, జిన్నింగ్ మిల్లులు కొనుగోలు నిలిపివేయడంతో రైతులు పడిగాపులు కాస్తున్నారని దుయ్యబట్టారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెరొక 8మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ప్రయోజనం లేకపోయిందని రైతులు మద్దతు ధర, యూరియా, బోనస్, రుణ మాఫీ లేక, కరెంట్ కోతలతో హరిగోస పడుతుంటే పట్టించుకోకుండా రాజకీయ ప్రయోజనాలకు రైతులను నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రంలో 12క్వింటాలు కొనుగోలు చేస్తుంటే కాపస్ యాప్ ద్వారా తెలంగాణలో 7క్వింటాలు కొనడం ఏమిటని ప్రశ్నించారు. సిసిఐ కేంద్రాలు, జిన్నింగ్ మిల్లుల మధ్య సమన్వయం చేసి పత్తి కొనుగోలు ప్రారంభించాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.



2లో

## రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవు

- రైతు ధాన్యం లారీలో లోడ్ అయితే రైతుకు సంబంధం ఉండదు
- తరుగు పేరుతో అన్నదాతలను సతాయించే అధికారులపై చర్యలకు ఆదేశాలు
- పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేత
- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



## జాతీయ స్థాయిలో మెరిసిన మహబూబ్ నగర్ - 6వ జల అవార్డుల్లో దేశంలో మూడో స్థానం

జల్ సంచయ్ - జన్ భాగీదారీ 1.0 విభాగంలో 6వ జాతీయ జల అవార్డులలో మహబూబ్ నగర్ జిల్లా దేశవ్యాప్తంగా 3వ స్థానాన్ని సాధించింది. మంగళవారం న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సమక్షంలో జరిగిన పురస్కార ప్రధానం కార్యక్రమంలో కేంద్ర జల శక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, డీఆర్డీవో నర్సింహులు అవార్డులు స్వీకరించారు. ఈ కేటగిరీలో 25 లక్షల నగదు బహుమతి జిల్లా ఖాతాకు జమైంది.

కేంద్ర ప్రభుత్వం జలశక్తి అభియాన్ కింద 2024%-%25 సంవత్సరంలో జల్ సంచయ్%-%జన్ భాగీదారీ  పథకం అమలులో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా డీఆర్డీఓ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం ద్వారా విస్తృతంగా జల సంరక్షణ పనులు చేపట్టింది. మొత్తం 16 మండలాల్లో 19,439 పనులు నమోదు చేశారు.

2లో

## ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత ఆర్డినేషన్కు గవర్నర్ ఆమోదం

కొల్లాపూర్ ఓమ్నర్ 18 ప్రజాజ్యోతి. ఇద్దరు పిల్లల నిబంధన ఆర్డినేషన్స్ కు గవర్నర్ ఆమోదం ఎత్తివేత తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఇద్దరు పిల్లలకంటే సంతానం ఎక్కువ ఉండకూడదన్న ప్రభుత్వం ఇటీవల ఎత్తివేసింది. ఈ రూల్ తొలగిస్తే జారీ చేసిన ఆర్డినేషన్ కు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోదం తెలిపారు. దీంతో ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న సర్పంచ్ వార్డు మెంబర్ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేయొచ్చు అని తెలంగాణ ప్రభుత్వము జీవోలు రద్దు చేసింది 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుటుంబ నియంత్రణ ఉన్నప్పుడు ఇద్దరు పిల్లల నిబంధన ఉండేది. 40 సంవత్సరాల నుండి ఎక్కువ సంతానం ఉన్న వాళ్ళు సర్పంచ్ వార్డు మెంబర్ గా జెడ్పిటిసి ఎంపీటీసీగా నిలబడడానికి ఎదురు చూస్తున్న వారికి గ్రామాలలో జోసు పెరిగింది చక్కని అవకాశం దక్కింది గ్రామాలలో సర్పంచుల రగడ మొదలయ్యింది.

## నేడు కల్వకుర్తి లో ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరం

కల్వకుర్తి, నవంబర్ 18 ( ప్రజా జ్యోతి ) : జిల్లా అంధత్వ నివారణ సంస్థ, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్, లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి, రాం రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి, ఎనుగొండ వారి ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని డిప్యూటీ డిఎంహెచ్ఓ కార్యాలయంలో ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నిర్వహించబడును. కంటి శుక్లములు ఉన్నవారు, ఈ శిబిరమునకు విచ్చేసి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించుకోగలరు. ఆపరేషన్ కు వచ్చే వారు ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఓటర్ కార్డ్ జిరాక్స్ కాపీ తో పాటు బిపి, షుగర్ పరీక్షలు చేసుకొని రిపోర్టు తీసుకొని రావాలని తెలిపారు. వివరాలకు లయన్ బావండ్ల వెంకటేష్ ఆప్తాల్మిక్ ఆఫీసర్ 9440847599, లయన్ వి.వెంకటస్వామి, ఆప్తాల్మిక్ ఆఫీసర్ 9440486079 లను సంప్రదించాలని లయన్స్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షులు చిగుళ్లపల్లి శ్రీధర్, లయన్స్ క్లబ్ ఆమనగల్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## మృతుల కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం



కల్వకుర్తి, నవంబర్ 18 ( ప్రజా జ్యోతి ) : కల్వకుర్తి నియోజక వర్గం కడ్తాల్ మండలంలోని కొండ్రి గాని బోర్డు తండా గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లి గుండు తండాకు చెందిన సభావత్ పిప్లి, మక్తమాదారం గ్రామానికి చెందిన ఎండి జహీరా బేగం లు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్ మంగళవారం మృతుల కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున రెండు కుటుంబాలకు రూ.10,000 ఆర్థిక సాయం అందించారు. మాజీ సర్పంచులు సులోచన, సాయిలు, నరసింహా, మాజీ ఎంపిటిసి మంజుల, చంద్రమౌళి, ప్రియా, రమేష్,మాజీ ఉపసర్పంచ్ శ్రీను నాయక్, పాండు నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు కృష్ణయ్య మహేష్, జలీల్, రాములు నాయక్, సత్యనారాయణ, రాజు, గణేష్, వెంకటేష్, సక్రు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంటకు మద్దతుధర 8110రూపాయలు చెల్లించాలి

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 18 (ప్రజా జ్యోతి): కెసిఆర్ హయంలో మద్దతు ధరతో రైతులు మహారాజులాగా బ్రతికితే కాంగ్రెస్ పార్టీ హయాములో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. వెంటనే జిల్లా వ్యాప్తంగా పత్తిని మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని నిరంజన్ రెడ్డి ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో జిల్లా రైతు సమితి మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మండల పార్టీ అధ్యక్షులు వేణు యాదవ్, వనం రాములు, కె.మాణిక్యం, సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, జితేందర్ రెడ్డి, పెద్దింటి వెంకటేష్, దిలీప్ రెడ్డి, ఎద్దుల సాయి కుమార్, తిరుపతి రెడ్డి, కుమార్ యాదవ్, వడ్డే రమేష్, ఖాజా గోరి, స్టార్ రహీమ్, జోహెబ్ హుస్సేన్, మహేశ్వర్ రెడ్డి, హారీఫ్ పాషా, చిట్యాల రాము, అంజి మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవు

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 18 (ప్రజా జ్యోతి): తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేసే అధికారులపై కఠిన చర్యలు తప్పవని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హెచ్చరించారు. మంగళవారం శ్రీరంగాపురం పెబ్బేరు మండలాల్లో పర్యటించిన ఆయన పలు పాక్స్, ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. మొదటగా పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో అనంతరం తాటిపాముల, కంబళ్లాపురం, నాగరాల ఒకటో సెంటర్, శ్రీరంగాపురం, నాగసాని పల్లి, పాతపల్లి పలు గ్రామాల్లో పాక్స్, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. నాగరాల గ్రామంలో పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు సరైన విద్యా బోధన చేయాలని ఉపాధ్యాయుల కొరత తీర్చాలని సంబంధిత మండల విద్యాధికారికి ఎమ్మెల్యే సూచించారు. అనంతరం పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు ఎమ్మెల్యే నూతన వస్త్రాలను అందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల ఇంటి కలను నెరవేర్చేందుకు ఐదు లక్షల రూపాయలను మంజూరు చేస్తుందని దాంతో గ్రామాలలోని నిరుపేదలు వారి సొంత ఇంటి కల నెరవేర్చుకుంటున్న సందర్భంగా వారి గృహప్రవేశాలకు హాజరై నూతన వస్త్రాలను అందించి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. పాతపల్లి గ్రామంలో హై మాస్ట్ లైట్లను ప్రారంభించారు. అనంతరం నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో శ్రీరంగాపురం, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో మెరిసిన మహబూబ్ నగర్ - 6వ జల అవార్డుల్లో దేశంలో మూడో స్థానం

**- జల్ సంచయ్ - జన్ భాగీదారీ విభాగంలో ప్రత్యేక పురస్కారం**

**- కేంద్ర జలశక్తి మంత్రితో కలెక్టర్ విజయేందిర బోయి అవార్డు స్వీకారం**

మహబూబ్ నగర్, నవంబర్ 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) భూగర్భ జలాల పెంపునకు ఇవి మేలైన ఫలితాలను అందించాయని అధికారులు వివరించారు. ఈ పనులన్నింటినీ జల్ సంచయ్- జన్ భాగీదారీ పోర్టల్లో నమోదు చేయడం అవార్డు సాధనకు దోహదపడ్డది. ఈ పనుల్లో గృహాల్లో మ్యాజిక్ ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, చెరువుల పూడికతీత, పత్తి చేలలో కుంటలు, ఊటకుంటలు, చెక్డ్యాంలు, గుట్టల వద్ద కందకాలు, వరదకట్టలు, బోర్వెల్ రీచార్జ్ స్ట్రక్చర్లు, రూఫ్ వాటర్ ఇంకుడు గుంతలు, వంటి నీటి సంరక్షణ చర్యలు అధిక సంఖ్యలో అమలయ్యాయి. జిల్లాకు ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం దక్కడం పట్ల కలెక్టర్ విజయేందిర బోయి హర్షం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, ప్రజలు అందరూ సమిష్టిగా చేసిన కృషి ఫలితమిదేనని పేర్కొన్నారు. జిల్లాకు పురస్కారం రావడం పట్ల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ప్రజా ప్రతినిధులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

# జీవితమే లక్ష్యం సురక్షిత ప్రయాణమే గమ్యం

## రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల ప్రత్యేక డ్రైవ్



మహబూబ్ నగర్, నవంబర్ 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) రోడ్డు ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన “. అరివ్ – అలైవ్ జీవితం పట్ల మన ఆకాంక్ష” అవగాహన కార్యక్రమాన్ని మహబూబ్ నగర్ జిల్లా పోలీసులు విస్తృతంగా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆధ్వర్యంలో బాలనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దాయపల్లి చౌరస్తా వద్ద మంగళవారం భారీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. నేషనల్ హైవే విభాగానికి చెందిన అధికారులు డ్రైవర్లకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఇటీవల జరిగిన ప్రమాదాల ఉదంతాలను వివరించారు. ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయి, వాటిని ఎలా నివారించాలి, రోడ్డు మీద ఏ జాగ్రత్తలు తీసుకోవాలి వంటి అంశాలను విశ్లేషణాత్మకంగా చూపించారు. ఈ ప్రదర్శన డ్రైవర్లలో భద్రతపై స్పష్టమైన అవగాహన కలిగించినట్టు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ జానకి మాట్లాడుతూ, “అరివ్ – అలైవ్ అనేది ఒక్క నినాదం కాదు%@% ఇది ప్రతి వ్యక్తి పాటించాల్సిన జీవన సూత్రం” అని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు యాదృచ్ఛికాలు కావని, అవన్నీ మన నిర్లక్ష్యం, అజాగ్రత్త వల్లనే జరుగుతున్నాయని చెప్పారు. హెల్మెట్, సీట్బెల్ట్ వినియోగం కుటుంబాలను కాపాడుతుందని, చిన్న పొరపాటు ఒక ఇంటిని శాశ్వత చీకటిలోకి నెడుతుందంటూ హెచ్చరించారు. డ్రంక్, డ్రైవ్ అనేది నేరం మాత్రమే కాకుండా ప్రాణాంతకమని స్పష్టం చేశారు. నేషనల్ హైవేలు ప్రమాద హాట్స్పాట్లు కాబట్టి డ్రైవర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. “వేగం ప్రతిష్టకాదు, ప్రాణమే ప్రాధాన్యం. రాత్రివేళల్లో గరిష్ట జాగ్రత్త అవసరం” అని తెలిపారు. ప్రతి ఇంట్లో ఎదురు చూసే వాళ్లు ఉన్నారని, అందుకే “సేఫ్టీ ఫస్ట్ – సురక్షిత ప్రయాణమే నిజమైన విజయము” అని సందేశం ఇచ్చారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేస్తూ ఎస్పీ జానకి భద్రతా పరికరాల ప్రాముఖ్యతను ప్రజలకు గుర్తు చేశారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ డిప్యూటీ కమిషనర్ కిషన్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సిఐ నాగార్జున గౌడ్, ఎస్సై లెనిన్, శివానంద్ గౌడ్, శంకర్ నాయక్, ప్రవీణ్ యాదవ్, రాము, గణేష్, భాను ప్రకాష్తో పాటు భారీ సంఖ్యలో ప్రజలు, డ్రైవర్లు, యువత పాల్గొన్నారు.



## విద్యార్థులకు మాదక నిరోధక ద్రవ్యాలకు ప్రతిజ్ఞ

**కొల్లాపూర్ నవంబర్ 18 ప్రజా జ్యోతి.** పాలమూరు యూనివర్సిటీ పిజి సెంటర్ కొల్లాపూర్ లో మంగళవారం రోజు మాదక ద్రవ్య నిరోధక ఐదు సంవత్సరాల వార్షిక దినోత్సవం లో భాగంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మార్కు పోలోనియస్ ఆదేశాల మేరకు అందరితో డాక్టర్ పుట్ట శ్రీనివాస్ మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞచేయించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండవలెనని మరియు ఇతరులను దాని నుంచి కాపాడాలని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ డాక్టర్ జి సంతోష్ కుమార్, అధ్యాపకులు , బోధ నేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న మల్దకల్ కేజీబీవీ విద్యార్థుల నృత్య ప్రదర్శన



**మల్దకల్ నవంబర్ 18 (ప్రజా జ్యోతి డివిజన్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాల 2025-2026 స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని బాల భవన్లో నిర్వహించిన యువ కళాకారుల ఎంపికలో భాగంగా మంగళవారం మల్దకల్ కేజీబీవీ పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో పాఠశాల పియిటి,నృత్య కళాకారిణి రాజేశ్వరి పర్యవేక్షణలో విద్యార్థినులు రేణుక ఎల్లమ్మ పాటకు నృత్యం చేస్తూఅబ్బుర పరుస్తూ ఆకట్టుకునుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ బి.నర్సింగ్ రావు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు కూడా స్వామి వివేకానంద అడుగుజాడలో నడుస్తూ ఆయన ఆలోచన విధానం ప్రకారంగా నడుచుకొని,కష్టపడి చదువుకొని ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణీతలుగా ఉప్పల శ్రీనివాస్ రెడ్డి,అరుణతార తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో ఘనంగా 72వ సహకార వారోత్సవాలు



**మహబూబ్‌నగర్, నవంబర్ 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** 72వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా మహబూబ్‌నగర్‌లోని ది పాలమూర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో మంగళ వారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకకు జాయింట్ రిజిస్ట్రార్ జిల్లా సహకార అధికారి డి. కృష్ణ ముఖ్య అతిథిగా, ఉప రిజిస్ట్రార్ టైటస్ పాల్ విశిష్ట అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి బ్యాంకు చైర్మన్ కండె కుమారస్వామి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డి. కృష్ణ మాట్లాడుతూ సహకార వ్యవస్థ ఎలా అభివృద్ధి చెందుతూ ఆర్థికంగా వెనుకబడిన వర్గాల జీవితాలను మార్చగలిగిందో ఉదాహరణలతో వివరించారు. బలమైన సహకార సంస్థలు గ్రామీణ మరియు పట్టణ పేదలకు గొప్ప భరోసాగా నిలుస్తాయని తెలిపారు. పాలమూరు బ్యాంకు మరింత పురోగతి సాధించేందుకు పలు సూచనలు చేశారు.టైటస్ పాల్ మాట్లాడుతూ సహకార స్ఫూర్తి ప్రాధాన్యతను వివరిస్తూ, సహకార వారోత్సవాల ఉద్దేశ్యం మరియు ప్రయోజనాలను బ్యాంకు సిబ్బందికి అవగాహన కల్పించారు.చైర్మన్ కండె కుమారస్వామి మాట్లాడుతూ గత సంవత్సరం జడ్చర్లలో కొత్త శాఖ ప్రారంభించగా, ఈ సంవత్సరం డిసెంబర్ 2025లో నాగర్‌కర్నూల్‌లో కొత్త శాఖ ప్రారంభించనున్నట్లు వెల్ల డించారు. సహకార వారోత్సవాల భాగంగా వచ్చే నెలలో ఫోన్‌పే, గూగుల్ పే, మొబైల్ బ్యాంకింగ్, నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ బ్యాంకింగ్ సేవలను పూర్తిగా వినియోగదారులకు అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆపరేటివ్ కార్యాలయ సూపరింటెండెంట్ రాజశేఖర్, సీనియర్ ఇన్స్పెక్టర్ వి. శ్రీనివాస్, పాలమూరు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బందులు పెడితే సహించం





### మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్
### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీసీఐ నిబంధనలు మార్చాలి
### మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్

**కల్వకుర్తి, నవంబర్ 18 ( ప్రజా జ్యోతి ) :** ఆరుగాలం కష్టించి పండించిన పత్తి పంటను రైతన్నలు విక్రయిద్దామంటే ప్రభుత్వాలు నిబంధనల పేరుతో రైతులను ఇబ్బందులు పెడితే సహించేది లేదని మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు పరిష్కారించాడం లో విఫలకావడంతో భారత రాష్ట్ర సమితి కార్యనిర్వహక అధ్యక్షులు కేటీ ఆర్ పిలుపు మేరకు మంగళవారం కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామ శివారులోని శ్రీ బాలాజీ జిన్నింగ్ మిల్లులో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్, గోలి శ్రీనివాస్ రెడ్డి, రైతులతో కలిసి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ జిన్నింగ్ మిలులో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులను ఇబ్బందులు పెడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న ఏ నిర్ణయాలను సహించం అన్నారు.పత్తి కొనుగోలుకు ముందు స్లాట్ బుకింగ్ నిబంధనను వెంటనే తీసివేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఎకరానికి 12 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని నిబంధన ఉండేదని దీన్ని తగ్గించడం వల్ల రైతులు నష్టపోతున్నారని అన్నారు. పత్తి మార్కెట్ ధర రూ 8100 ఉంటే రైతుల వద్ద క్వింటాల్కురూ. 6000 నుండి రూ. 7000 కంటే తక్కువ ధరలు కొంటున్నారని దీని ద్వారా రైతులు రూ. 2000 వరకు నష్టపోతున్నారని అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పత్తిలో తేమ పెరిగిందని 8 నుంచి 12 శాతం లోపు తేమ ఉంటేనే పత్తి కొనుగోలు చేపడతామని సీసీఐ నిబంధన పెట్టడం సరికాదని ఇది దళారులకు లాభం చేకూర్చేందుకేనని మంత్రి మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ కొత్త నిబంధనలతో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను అరిగోస పెడుతున్నాయని, రైతులకు నష్టం కలిగించే నిబంధనలు ఎత్తివేసి రైతులకు మేలు చేసే నిబంధనలు అమలు చేయాలని కోరారు. వర్షాలు, వరదలు కారణంగా తెగుళ్లు, కాయ నల్లగామారడం, పత్తి కారిపోవడం లాంటి సమస్యలతో రైతులు సతమతమ య్యారన్నారు. పంటను కాపాడుకోవడానికి రైతులు సర్వం ధారపోశారని చెప్పారు. గోలిశ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పత్తిలో తేమ శాతం 20 వరకు ఉన్నా కొనుగోలు చేయాలన్నారు. పత్తి అమ్మాలనుకునే రైతులను మరింత ఇబ్బంది పెట్టేందుకే కపాస్ కిసాన్ యాప్ అనే కొత్త నిబంధన తీసుకురావడంతో రైతులు పత్తి అమ్ముకోలేని పరిస్థితి వచ్చిందని, ఈ యాప్ వినియోగంపై రైతులకు ఏ మాత్రం అవగాహన లేదని ఆయన అన్నారు. పత్తి అమ్ముకునేందుకు రైతులు వేలాది రూపాయలు వాహనాల కోసం ఖర్చు పెట్టాల్సి వస్తున్నదని, రోజుల తరబడి పడిగాపులు కాయాల్సి వస్తున్నదని ఆవేదన చెందారు. రైతులకు మేలు చేసే నిబంధనలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు ఎడమ సత్యం, శ్రీశైలం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు విజయ్ గౌడ్, బాలయ్య, మాజీ జెడ్పీటిసి రవి, పత్య నాయక్, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మనోహర్ రెడ్డి, అర్జున్ రావు, సూర్య ప్రకాష్ రావు, చంద్రశేఖర్ రెడ్డి,భీముడు, తాళ్ల సురేష్ గౌడ్, కిషోర్, నాయకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



కొల్లాపూర్ నవంబర్ 18 ప్రజాజ్యోతి పెంట్లవెల్లి మండలం ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం ముందు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ మల్లేశ్వరం గ్రామానికి చెందిన లబ్ధిదారులు బంకలి సోని తండ్రి బంకలి మహేష్.కుమ్మరి వసంత తండ్రి కృష్ణయ్య.కేశ పోగుల లావణ్య తండ్రి చెన్నయ్య. మల్లేశ్వరం గ్రామంలో ముగ్గురికి కళ్యాణ లక్ష్మి పథకం కింద మంజూరు అయిన చెక్కులుఒక్కొక్కరికి 100116/-రూపాయల చెక్కులు మంజూరు అయినటువంటి కళ్యాణ లక్ష్మి చెక్కులను.డిప్యూటీ తహశీల్దార్ రాజ్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మదగం నరసింహ యాదవ్ లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు పెద్దపీట వేసి ఆదుకుంటున్న ప్రజా పాలన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకున్న కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు.కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పెంట్లవెల్లి మండల మాజీ అధ్యక్షులు భోగ్యం నరసింహ్మ నాయుడు,కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు డిష్ రవి, మల్లేశ్వరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసుల రాజ్ కుమార్ యాదవ్, యువ నాయకులు పసుల రాము యాదవ్, కేశపోగుల శేఖర్, భరత్, బంకలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్‌లో పెరగనున్న చలితీవ్రత నాలుగు మండలాలలో చలిగాలులు

**కొల్లాపూర్ నవంబర్ 18 ప్రజా జ్యోతి** కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న నాలుగు మండలాలలో చుట్టుముట్టు పక్కల దట్టమైన అడవులు కొండలు చుట్టుపక్కల సముద్ర వాటర్ ఉన్న ప్రాంతాలలో చలితీవ్రత పెరిగింది.ఎముకలు కొరికే చలికి జనం తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఉదయం వేళల్లో భారీగా పొగమంచు కురుస్తున్నది దానికి తోడు చలిగాలులు వీస్తుండడంతో జనం అల్లాడుతున్నారు కార్తీక మాసం సందర్భంగా స్నానాలు చేసే భక్తులు చలికి భయంతో వనికి పోతూ భక్తిలో మునిగిపోతున్నారు ఈ క్రమంలో వాతావరణశాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది రాగల రెండురోజులు కొల్లాపూర్ లో అక్కడక్కడ కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే నాలుగు నుంచి ఐదు డిగ్రీల వరకు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వాతావరణ శాఖ వేసింది.మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఆ తర్వాత రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని చెప్పించింది ఇదిలా ఉండగా.గడిచిన 24 గంటల్లో పలుచోట్ల ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి.



# భగవద్గీత కంఠస్థ పోటీల్లో మొదటి బహుమతి గెలుచుకున్న నందిని





## శ్రీ సరస్వతి టాలెంట్ స్కూల్ గద్వాల విద్యార్థి

**గద్వాల (ప్రజా జ్యోతి) నవంబర్ 18:** తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో మంగళవారం నాడు జిల్లా స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలు జరిగాయని పాఠశాల కరస్పాండెంట్ మాకం బీచ్పల్లి తెలిపారు.ఈ పోటీలలో జిల్లాలోని వివిధ పాఠశాలల బాలబాలికలు వివిధ విభాగాలలో పాల్గొన్నారు.మొదటి విభాగం ఆరవ తరగతి నుండి 9వ తరగతి వరకు జరిగిన పోటీలో మొదటి బహుమతిని ఏటీ నందిని శ్రీ సరస్వతి టాలెంట్ హై స్కూల్,ద్వితీయ బహుమతిని బి.శ్రీ ఆయుష్ లోపముద్ర హై స్కూల్, తృతీయ బహుమతిని వి.లావణ్య శ్రీ సత్యసాయి విద్యా మందిరం.10వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు జరిగిన రెండవ విభాగంలో మొదటి బహుమతి పి.ప్రసీద వాగ్దేవి జూనియర్ కళాశాల రెండవ బహుమతి బి.నిహారిక విశ్వ భారతి టెక్నో స్కూల్ తృతీయ బహుమతి బి.వరుణ్ శ్రీ సరస్వతి టాలెంట్ హై స్కూల్18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలు లోపు విభాగంలో మొదటి బహుమతి శ్రీలత, ద్వితీయ బహుమతి ఎం. సోమేశ్వరి తృతీయ బహుమతి డి వాసవి వారు బహుమతులు పొందినారు దాదాపుగా ఈ పోటీలలో 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ హిందూ ధర్మ ప్రచార పరిషత్ తిరుమల తిరుపతి దేవస్థానం డాక్టర్ ఉత్తపల్లి రామాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో న్యాయనేతలుగా ఏ శ్రీశైలం శ్రీ భూమానంద స్వామి,చెన్నయ్య, వేణుగోపాల రావు,ఎన్ వరలక్ష్మి,ఎం రజిని,ఏ ఉమారాణి, టీటీడీ కళ్యాణమండపం నిర్వాహకులు శ్రీనివాసరెడ్డి పాఠశాల కరస్పాండెంట్ మాకం బీచుపల్లి,ప్రిన్సిపాల్ రాచాల వెంకటయ్య గౌడ్, ఇన్చార్జిలు, కృష్ణారెడ్డి, శేషాచారి,మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం వివిధ పాఠశాలల నుంచి వచ్చినటువంటి ఉపాధ్యాయులు విద్యార్థులం దరికీ పాఠశాల కరస్పాండెంట్ మాకం బీచుపల్లి అందరికీ అన్న ప్రసాద వితరణ చేయించినారు.

# నెమ్మదిగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలను నివారించండి

## - దామరగిద్ద ఎస్సై రాజు



**దామరగిద్ద నవంబర్ 18(ప్రజాజ్యోతి):** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సూచనల మేరకు దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ వాహనాలు టిప్పర్లు ట్రాక్టర్లు ఇతర రవాణా వాహనాల డ్రైవర్లకు నెమ్మదిగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలను నివారించడం పై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని దామరగిద్ద పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రత ప్రజల ప్రాణ రక్షణ కోసం అన్ని భారీ వాహనాలను మెల్లగా జాగ్రత్తగా నడపడం అత్యంత అవసరం అని డ్రైవర్లకు సూచించారు. గ్రామాలు కాలనీలు స్కూల్ జోన్ ప్రాంతాల్లో వేగం తగ్గించి నిబంధనలు పాటించాలని వేగం కారణంగా జరిగే ప్రమాదాలను అరికట్టడానికి అందరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం డ్రైవర్లు ముఖ్యంగా రోడ్లపైన గ్రామాల వద్ద ప్రజలు రద్దీగా ఉన్న ప్రాంతాలలో వాహనాల వేగం తప్పనిసరిగా తగ్గించుకొని వెళ్లాలన్నారు. రాత్రి సమయంలో హై బీమ్ వాడకాన్ని తగ్గించాలన్నారు. మాదకద్రవ్యాలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలియజేశారు. రోడ్లపై ప్రమాదాలను గమనించిన వెంటనే 100/112/108 కి సమాచారం ఇవ్వాలని కోరారు. వాహనాలకు అవసరమైన డాక్యుమెంట్లు పర్మిట్లు తప్పనిసరిగా కలిగి ఉండాలి అని తెలిపారు. దామరగిద్ద పోలీసులు ప్రజల ప్రాణాలు రక్షించేందుకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ప్రజల భద్రత కోసం ఈ అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఏఎస్ఐ అరుణ్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# వయోవృద్ధులను ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు



**వీపనగండ్ల ప్రజా జ్యోతి** మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో వయోవృద్ధుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాల్లో వయోవృద్ధులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వయోవృద్ధులను గౌరవించా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని ఎల్ ఎఫ్ ఎల్ హెడ్ మాస్టర్ సాయిలత అంగన్వాడీ టీచర్లు సుగుణ భాయ్ కమల ఎల్లమ్మ సువర్ణ మహేశ్వరి అన్నారు. వృద్ధాప్యంలో ఉన్న వారిని వారి పిల్లలును సుఖ పెట్టవలసిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉందని అందుకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకునే చట్టాలు అమలులో ఉన్నాయని వారు అన్నారు.వృద్ధులను ఇబ్బందులకు గురి చేసే వారిపై చర్యలకై హెల్ప్ లైన్ నెంబర్ 1456. కు ఫోన్ చేయాలని వారు తెలిపారు.ఈ వృద్ధాప్య వారోత్సవాల కార్యక్రమంలో వివిధ గ్రామాల్లోని అంగన్వాడీ టీచర్లు కృష్ణమ్మ పారిజాత చంద్రకళ మాధవి లక్ష్మి భానుమతి అంగన్వాడి హెల్పర్లు నీరజ కృష్ణవేణి ఉడుత రాధమ్మ చెన్నమ్మ లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శివపార్వతుల కళ్యాణం

### భక్తులకు అన్నదానం చేసిన జితేందర్

**అడ్డాకుల. నవంబర్ 18 (ప్రజాజ్యోతి )** అడ్డాకుల మండల కేంద్రంలోని షిరిడి శివాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం శివపార్వతుల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణంలో మండల కేంద్రంలోని బాలాజీ జువెలరీ షాప్ యజమాని జితేందర్, పూజారి రాజేష్ దంపతులు పాల్గొన్నారు. సాయంత్రం నందికోల కార్యక్రమం నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు జితేందర్ అన్నదానం ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులు స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ వేడుకలు చూడడానికి అడ్డాకులలోని మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలను విజిట్ చేసిన మండల విద్యాధికారి



**కొల్లాపూర్ నవంబరు 18 ప్రజాజ్యోతి** మునిసిపల్ పట్టణ పరిధిలోని చుక్కాయపల్లి ఎంపీపీ ఎస్ పాఠశాలను విజిట్ చేసిన మండల అధికారి. ఉపాధయులనుద్దేశించి పాఠశాలకు రాణి విద్యార్థులను క్రమంగా వచ్చునట్లు ఏర్పాట్లు నవంబర్ మాసంలో ఉపాధ్యాయులు ఎల్ సి. ఎక్కువగా పెట్టవద్దని మండల విద్యాధికారి ఆదేశాలు అక్కడి 4,5వ తరగతి విద్యర్థులను సెలబసలోని పాటన్ని చదివించి అందులోని అర్థన్ని అడగడం విద్యర్థుల నోట్ బుక్స్ ఎంతవరకు రాశారో పరిశీలించారు కొన్ని ప్రశ్నలనూ మండల విద్యాధికారి విద్యార్థులను అడిగారు విద్యార్థులు తబడి సమాధానంలు విద్యార్థుల నిద్దేశించి ఎవ్వరువచ్చినా మీరు తడబడుకుండ దిర్యంగా సమాదానాలు చెప్పండి. మంచిగ చదువుకొని గొప్పవాళ్ళు కావాలి అనంతరం ఉపాధ్యాయుల హాజరురిజిస్టరు మిడ్డేమిల్ రిజిస్టర్బియ్యం బ్యాలెన్స్ మొ వంటవారితో మీరు శుభ్రంగా వుంటూ విద్యార్థులకు పరిశుభ్రమైన నాణ్యమైన ఆహారం పెట్టాలని వంటగాదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారమునకు 3 సార్లు గుడ్లు పెట్టాలని ఆదేశిచనైది.

# యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- మాదక ద్రవ్యాల బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు
- మాదకద్రవ్యాలతో పట్టుబడితే కఠిన చర్యలు
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 18 (ప్రజా జ్యోతి):** దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన యువత మాదక ద్రవ్యాల బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పిలుపునిచ్చారు. నషాముక్త్ భారత్ అభియాన్ (మిషన్ పరివర్తన్) కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ దేశమైన అభివృద్ధి సాధించాలంటే అందులో యువత ప్రధాన భూమిక ఉంటుందని, అలాంటిది ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశం మన భారత దేశమని చెప్పారు. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన యువతలో కొంతమంది తప్పుడు స్నేహం, దురలవాట్ల వల్ల మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను చేతులారా నాశనం చేసుకోవడమే కాకుండా తమ తల్లిదండ్రులకు శోకాన్ని మిగుల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా సరైన మార్గంలో పయనించాలని పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లాలో ఎక్కడైనా డ్రగ్స్ కనిపించిన, లేదా ఎక్కడైనా గంజాయి పండిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీస్ యంత్రాంగానికి చెప్పి మీ తోటి వాళ్ళ జీవితాలను కాపాడాలని సూచించారు. మాదక ద్రవ్యాలతో పట్టుబడితే మాత్రం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మాదకద్రవ్యాల సేవనం చేయమని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లికార్జున్ మాట్లాడుతూ డ్రగ్స్ ఎన్ని రకాలుగా ఉంటాయి, వాటి వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. సుధారాణి, వనపర్తి సీఐ, ఎస్సై, సిడిపిఓలు సూపర్వైజర్లు, ఐసిపిఎస్ సిబ్బంది, మెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాణం విలువ – సురక్షిత ప్రయాణమే నిజమైన గమ్యం

- మహబూబ్‌నగర్‌లో ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ పోలీసుల " అరివ్ - అలైవ్ " అవగాహన కార్యక్రమం



**మహబూబ్‌నగర్, నవంబర్ 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజా ప్రాణాలను రక్షించేందుకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన "అరివ్ – అలైవ్ %–% జీవితం పట్ల మన ఆకాంక్ష" ప్రచార కార్యక్రమంలో భాగంగా, మంగళవారం మహబూబ్‌నగర్ టౌన్‌లోని అల్మాస్ ఫంక్షన్ హాల్‌లో ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆటో, క్యాబ్, డెలివరీ వాహన డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ దరావత్ జానకి మాట్లాడుతూ "అరివ్ – అలైవ్ అనేది నినాదం కాదు, ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఇంటికి చేరాలనే కుటుంబాల ఆకాంక్ష" అని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదాలు యాదృచ్ఛికాలు కాదని, అవి అజాగ్రత్త, ఓవర్‌స్పీడ్, నిర్లక్ష్యం మరియు తప్పు అలవాట్ల ఫలితమని వివరించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వాడకం కేవలం చట్టపరమైన అవసరం మాత్రమే కాకుండా ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని చెప్పారు. డ్రంక్ %అ% డ్రైవ్ వల్ల అనేక కుటుంబాలు శాశ్వత చీకటిలోకి నెట్టబడుతున్నాయని ఉదహరించి, "డ్రైవర్ ఒక తప్పు, ఒక ఇంటి గుండె పగిలిపోతుంది" అని గట్టిగా హెచ్చరించారు. ప్రయాణికులను గమ్యానికి సురక్షితంగా చేర్చడం ప్రతి ఆటోడ్రైవర్ నీతి – బాధ్యత అని గుర్తు చేశారు. అవసరం లేకుండా మొబైల్ వినియోగం, ఓవర్‌టేకింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌ను పూర్తిగా నివారించాలని సూచించారు. "సేఫ్టీ ఫస్ట్ – మీ కోసం ఎదురు చూసే ఇంటివాళ్లు ఉన్నారు. కాబట్టి జాగ్రత్తగా నడపండి" అంటూ డ్రైవర్లకు హృదయానికి హత్తుకునే సందేశం ఇచ్చారు. కార్యక్రమం అనంతరం మాదకద్రవ్యాల దుర్వినియోగం నుండి దూరంగా ఉండాలని, "నిషేధానికి నా వంతు" అనే సామూహిక ప్రతిజ్ఞను పాల్గొన్న వారితో చేయించారు. యువతను డ్రగ్స్ ప్రమాదాల నుంచి కాపాడడం అందరి బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్ట్ డిప్యూటీ కమిషనర్ కిషన్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ డీఎస్పీ గిరిబాబు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి, వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ రాములు యాదవ్, ఎండి బాబు మియా, అబ్దుల్లా ఖాదర్, ఆటోడ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**కల్వకుర్తి నవంబర్ 18 (ప్రజా జ్యోతి ):** కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కల్వకుర్తి, చారకొండ మండలాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కల్వకుర్తి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.



## ఎల్ టి లోన్ల మంజూరుకు సానుకూలంగా స్పందించిన డిసిసిబి చైర్మన్ కొత్తకుర్మా సత్తయ్య ప్రత్యేక ధన్యవాదాలు



**గండీడ్ నవంబర్ 18(ప్రజా జ్యోతి)** రైతులకు దీర్ఘకాలిక రుణాలు(ల్ టీ) మంజూరు చేయుట కొరకు నిధులు మంజూరు చేయాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ కొత్తకుర్మా సత్తయ్య , సీఈఓ%డ%జిఎం పి.ప్రభాకర్ రెడ్డి జిల్లా కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేసిన ఉమ్మడి గండీడ్ మండలం పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ మాట్లాడుతూ త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడంతో ఉమ్మడి గండీడ్ మండలం పిఏసిఎస్ పాలకమండలి తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని గండీడ్ పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ పిఏసిఎస్ చైర్మన్ మధుకర్ రెడ్డి పాల్గొన్నారు

# డ్రగ్స్‌కు దూరంగా భవిష్యత్తు కోసం దగ్గరవ్వాలి

### మాదకద్రవ్యాల నిర్మూలనకే లక్ష్యంగా నషా ముక్త్ భారత్ కార్యక్రమం

**మహబూబ్ నగర్, నవంబర్ 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

దేశాన్ని డ్రగ్స్ ముప్పు నుంచి బయటపడేయాలంటే ప్రతి పౌరుడు ఏకమై ముందడుగు వేయాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి. ఇందిరా పిలుపునిచ్చారు. మంగళవారం జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో “నషా ముక్త్ భారత్ – కుషాల్ భారత్” కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె ప్రసంగించారు. డ్రగ్స్ కారణంగా యువత జీవితాలు దారుణంగా దెబ్బతింటున్నాయని, కుటుంబాలు సంక్షోభంలోకి నెట్టబడుతున్నాయని ఇందిరా పేర్కొన్నారు. డ్రగ్స్‌ను కలిగి ఉండటం, వాటి సరఫరా, విక్రయాల్లో పాల్గొనడం భారతీయ శిక్షాస్మృతిలో తీవ్రమైన నేరమని, జరిమానా, జైలుశిక్ష తప్పదని విద్యార్థులకు హెచ్చరికగా తెలిపారు. ఒక్కసారి కేసు నమోదైనా విద్యార్థి భవిష్యత్తు శాశ్వతం గా ప్రభావితం అవుతుందని చెప్పారు.




నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టెన్సెస్ చట్టం పై ప్రతి యువకుడికి అవగాహన కలగాలని ఆమె సూచించారు. కుటుంబాలతో మంచి సాన్నిహిత్యం, సమస్యలను పంచుకోవడం ద్వారా యువత డ్రగ్స్ రహిత జీవితాన్ని ఎంచుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల చైర్మన్ కె.ఎస్. రవికుమార్ మాట్లాడుతూ, యువత భవిష్యత్తును ధ్వంసం చేయడానికి విద్రోహ శక్తులు డ్రగ్స్‌ను ఎరగా వాడుతున్నాయని, విద్యార్థులు వాటి నుంచి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా పర్యవేక్షణలో విద్యార్థులచే డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించారు. యువతలో మాదకద్రవ్యాలపై అవగాహన పెంపు కోసం అన్ని విభాగాలు సమిష్టిగా పనిచేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి నిఖిల, సీ డీ పీ ఓ సైలశ్రీ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధాకర్, ఎన్ సిసి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్.కే.సింగ్, లెఫ్టినెంట్ కల్నల్ కే కే ఎస్ మార్బల్, జిల్లా యువజన – క్రీడల అధికారి శ్రీనివాస్, రూరల్ సిఐ గాంధీనాయక్, ఎక్సైజ్ సిఐ వీరారెడ్డి, మహిళా పోలీస్ స్టేషన్ సి.ఐ శ్రీనివాస్, సంకల్ప సంస్థ ప్రతినిధి తిరుపతిరావ్, కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. కృష్ణమూర్తి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి.ఇ. చంద్రశేఖర్, విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# రైతు రత్న అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం...

**మాగనూర్, నవంబర్ 18 ప్రజా జ్యోతి :**

రైతు రత్న అవార్డుకు రైతులు దరఖాస్తు చేసుకోవాలని,తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం రైతులను కోరారు.ఏషియన్ పిజిపిఆర్ సొసైటీ ఫర్ సస్టైనబుల్ అగ్రికల్చర్, తెలంగాణ అగ్రికల్చరల్ ఆఫీసర్స్ అసోసియేషన్ సహకారంతో రైతు రత్న అవార్డులు ప్రధానం చేయనున్నట్లు తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్షులు రామకృష్ణ,జనరల్ సెక్రెటరీ సుదర్శన్ గౌడ్ తెలిపారు.ఈ పురస్కారాలు సుస్థిర, సమీకృత, వినూతన వ్యవసాయ,ఉద్యాన పంటల సాగు, సేంద్రీయ మరియు వాతావరణ – స్నేహపూర్వక వ్యవసాయానికి విశిష్టమైన సేవలు అందించిన రైతులతో పాటు, మహిళా రైతులను సత్కరిస్తామన్నారు.తెలంగాణ అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ తమ స్వంత మధింపు ప్రమాణాల ఆధారంగా రైతులను ఎంపిక చేసి, తుది జాబితాను ఏషియన్ పిజిపిఆర్ సొసైటీకి అందజేస్తుందన్నారు.మహా కిసాన్ 2025 మేళాసందర్భంగా తేదీ డిసెంబర్ 3 – 4 2025, కన్హ శాంతి వనం, హార్ట్ ఫుల్ సెంటర్, హైదరాబాదులో రైతు రత్న అవార్డులు ప్రధానం చేస్తామన్నారు.ఈ ప్రతిష్టాత్మక రైతు రత్న అవార్డులు మట్టి సార వృద్ధి, సేంద్రియ ఇన్పాట్లు, పీజీపిఆర్ సాంకేతికత, నీటి వినియోగ సమర్థత మరియు పర్యావరణ రహిత ఆవిష్కరణలను విశేష ప్రతిభ కనబరిచిన రైతులను గౌరవిస్తున్నట్లు తెలిపారు.

# మళ్లీ మొదలైన వసుళ్ల దందా...

### పైసలిస్తేనే ప్రభుత్వ వడ్లకు లారీ లేకపోతే కాళీ....
### చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు....
### పట్టించుకుని లారీ కాంట్రాక్టర్..
### అయోమయంలో రైతన్నలు...







మాగనూర్, నవంబర్ 18 (ప్రజా జ్యోతి) : ప్రభుత్వం కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు లారీ డ్రైవర్లు రైతుల నుండి డబ్బులు డిమాండ్ చేసి వసూలు చేస్తున్నారు. డబ్బులు ఇవ్వకపోతే లారీలో లోడ్ చేసిన ధాన్యాన్ని తిరిగి కింద వేసి వెళ్లిపోయిన ఘటన మంగళవారం మాగనూర్ మండల పరిధిలోని నల్లగట్టు దగ్గర చోటుచేసుకుంది. మాగనూర్ గ్రామానికి చెందిన రాకేష్ రెడ్డి తన వడ్లను కొనుగోలు సెంటర్ నుండి మిల్లుకు తరలించడానికి లారీని తెప్పించుకున్నాడు. లారీ డ్రైవర్ రాకేష్ నుండి మూడు వేలు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. సదరు రైతు చూద్దాంలే అని, పిఏసిఎస్ సిబ్బందికి సమాచారం ఇచ్చాడు. డబ్బులు ఇవ్వకపోతే నా లారీలో లోడ్ చేయొద్దని లారీలో లోడ్ చేసిన పది సంచల వడ్లను మళ్లీ కిందపడేసి కాలి లారీ సెంటర్ నుండి బయటకు వెళ్లినట్లు తెలిపారు. రైతుల నుండి డబ్బులు డిమాండ్ చేసి లారీ డ్రైవర్లు వసూళ్లకు పాల్పడుతున్న విషయం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుందని రైతులు ఆరోపిస్తున్నారు. రైతులతో డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తులపై కఠినంగా వ్యవహరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. డబ్బులు ఇవ్వకపోతే లారీలో ఉన్న వడ్ల బస్తాలను ఖాళీ చేసి వెళ్లిన లారీ డ్రైవర్ పై అధికారులు ఏ విధంగా చర్యలు తీసుకుంటారో చూడాలి.



# ఆకట్టుకున్న నంది కోళసేవ

**అడ్డాకుల. నవంబర్ 18 ( ప్రజా జ్యోతి )** అడ్డాకుల మండల కేంద్రంలో నందికోల సేవ భక్తులను ఆకట్టుకు ంది. మండల కేంద్రానికి చెందిన బాలాజీ జితేందర్ జువెలరీ షాప్ యజమాని జితేందర్ దంపతులు, పూజారి రాజేష్ దంపతులు స్థానిక శివాంజనేయ స్వామి దేవాలయంలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం నిర్వహించి భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నంది కోల సేవ కార్యక్రమం కొనసాగింది. జంగమయ్య స్వాములు, పూజారులు ఖడ్గాలు పలుకుతూ, పెదవులపై విభూతి దారణ చేసి సూదులు కుచ్చుకుని నృత్యాలు చేశారు. జంగమయ్య స్వాములు భక్తుల చేతిలో, తలపై కొబ్బరికాయలు పెట్టి కత్రతో ఒకే దెబ్బకు పగలగొట్టడం, భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనకు సామూహిక ప్రతిజ్ఞ

### నషాముక్త్ భారత్ అభియాన్ ఐదేళ్లు పూర్తి - జిల్లాలో విస్తృత కార్యక్రమాలు



**మహబూబ్ నగర్, నవంబర్ 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించి ఐదేళ్లు పూర్తైన సందర్భంగా మంగళవారం జిల్లా వ్యాప్తంగా స్వయం సహాయక సంఘాలు, విద్యా సంస్థలు, అంగన్‌వాడిల్లో మాదక ద్రవ్యాల నిరోధంపై సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వం ఇచ్చిన సూచనల మేరకు అన్ని విభాగాలు ఏకకాలంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి. మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, మెప్మా పి.డి. యూసుఫ్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ రాజన్న, పట్టణ స్వయం సహాయక సంఘాల సి.ఓ.లు, ఆర్.పి.లు పాల్గొన్నారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో కూడా ప్రతిజ్ఞ కార్యక్రమం జరిగింది. ఇందులో నగరపాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, వన్ టౌన్ సిఐ అప్పయ్య, ప్రిన్సిపాల్ భగవంత్ చారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని మాదకద్రవ్యాల నిర్మూలనకు తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## పబ్లికేషన్ విజయ్ విజ్ఞాన్ తెలంగాణ గురుకుల పుస్తక ఆవిష్కరణ

### - సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సంకాపురం రాముడు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 18:** తెలంగాణ గురుకుల పబ్లికేషన్ విజయ్ విజ్ఞాన్ పుస్తక ఆవిష్కరణ చేసిన కాంగ్రెస్ పార్టీ ఐజ మాజీ సింగల్ విండో సంకాపురం రాముడు,జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విజయ్ విజ్ఞాన్ పబ్లికేషన్ రచయిత అజయ్,మానిష,స్వప్న వారి తెలంగాణ గురుకుల ఉమ్మడి పాఠశాల 5 వ తరగతి ప్రవేశ పరీక్ష పుస్తకాలను సంకాపురం రాముడు ఆవిష్కరించి రచయితలకు మరియు వారి తల్లిదండ్రులకు శాలువా,పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోచింగ్ సెంటర్ల అధ్యాపకులు,అఖిల పక్షం నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి నవంబర్ 18 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి మండలంలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన కొంగళ్ళ జంగయ్య అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తుర్కపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించి తెలిపారు. అనంతరం కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించారు. అధైర్య పడద్దు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అందజేసిన వారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ యాదవ్, దారమోని గణేష్, ఐలా శేఖర్ గౌడ్, వీరపాకుల నాగరాజు, మట్టా కృష్ణయ్య, ఐలా నాగయ్య గౌడ్, కొంగళ తిరుపతి, పరిశరాములు, నరసింహ, మల్లేష్, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

# ఇరుకు రోడ్లతో ఇబ్బంది పడుతున్న వాహనదారులు






**పిచ్చి పొదల్లో సూచిక బోర్డులు.**

**పట్టించుకోని సంబంధిత పోలీస్ అధికారులు.**

**మూలమలుపులో సూచిక బోర్డులు కరువు.**

**నాలుగు కిలోమీటర్లు 16 మలుపులు.**

**హారం కొట్టడం మరిస్తే అంతే పరిస్థితి.**

**తీర్నాల్ నుండి కొండాపూర్ వెళ్లే రహదారిలో ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు.**

**తెర్పోల్ గ్రామంలో రోడ్డుపై రాళ్లు పెట్టి వాహనదారులను ఇబ్బంది పెడుతున్న గ్రామస్తులు.**

**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ మండల కేంద్రానికి వెళ్లే తేర్పోల్ నుండి కొండాపూర్ వెళ్లే రహదారి పిచ్చి మొక్కలతో పూర్తిగా మూసుకుపోయింది. సింగిల్ రోడ్ కావడంతో పిచ్చి మొక్కలు పెరగడంతో మర్చిపోయే వాహనాలు రాకపోకలకు ఇబ్బందికి గురవుతున్నాయి. నాలుగు కిలోమీటర్లు 16 మలుపులు సూచిక బోర్డులు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా ఉన్న సంబంధిత అధికారులు. ఉన్న సూచిక బోర్డులు ముళ్లపదల్లో దాగి ఉన్న సూచిక బోర్డులు మూలమలుపులో కరువైన సుచిక బోర్డులు. హారన్ కొట్టడం మరిస్తే అంతే పరిస్థితి కొండాపూర్ మండల కేంద్రం కావడంతో అవసరాలకు మండలానికి తాసిల్దార్ ఎంపీడీవో విద్యాశాఖ వైద్యశాఖకు వెళ్లాల్సిన బాధితులు రోడ్డుపై వెళ్లేందుకు నరకయాతన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెర్పోల్ గ్రామంలో రోడ్డు కబ్జా చేస్తున్న గ్రామస్తులు. రెండు రోజుల్లో రోడ్డు సమస్య పరిష్కారం చేస్తా అంటున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి. కొట్టుకపోయిన కొండాపూర్ పెద్దవాగు రోడ్డు పై ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం ఎందుకు? గత నెలల్లో కురిసిన అకాడ వర్షాల వల్ల కొండాపూర్ పెద్దవాగు అలుగు ఎలదంతో తెర్పోల్ నుండి కొండాపూర్ వెళ్లే కల్వర్టు కొట్టుకపోయి కంకర, సిమెంట్ తెలుక పోయింది. ఆర్ అండ్ బి అధికారులు వెంటనే బ్రిడ్జ్ మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరారు. ఇప్పటికైనా ప్రజల సమస్యలు సంబంధిత పోలీస్ సిబ్బంది, ఆర్ అండ్ బి,పంచాయితీ శాఖ అధికారులు తగు చర్యలు గ్రామస్తులు రోడ్డుపై వెళ్లే వాహనదారులు కోరుతున్నారు.

# ఉచిత కంటిపొర వైద్య శిబిరం విజయవంతం

**ముఖ్య అతిథి అండపల్లి రామకృష్ణారెడ్డి**



**నాగర్ కర్నూల్ నవంబర్ 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత శ్రీ అండపల్లి జలంధర్ రెడ్డి గారి సహకారంతో శంకర నేత్రాలయం చెన్నై వారు సౌజన్యంతో నిర్వహించిన ఉచిత కంటిపొర వైద్య శిబిరం ఈనెల 9వ తేదీ నుంచి 18వ తేదీ వరకు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని అండపల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యతో బాధపడుతున్న వారు ఈ యొక్క శిబిరంలో కంటికి సంబంధించిన అన్ని టెస్టులను చేయించుకుని అవసరమైన 85 మందికి ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ యొక్క శిబిరంలో దాదాపు 1000 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం భినందనీయమ న్నారు. ఈ యొక్క కంటి పొర ఆపరేషన్ చేయించుకున్న వాళ్లకు అద్దాలు మందులు ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసిన లింగాల మండల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు ఆయన తెలిపారు. కాగా ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జలంధర్ రెడ్డి గారి యొక్క సోదరుడు రామకృష్ణారెడ్డి విచ్చేసి ఆపరేషన్ చేసుకున్న వారికి మందులు అద్దాలు ఇవ్వడం జరిగిందని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి శంకర్ నేత్రాలయ కోఆర్డినేటర్ రాజు డాక్టర్ బన్నాల రేణయ్య రామచందర్ జగన్ రామాంజనేయులు శీను ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు



# పిఏసిఏస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**గండీడ్ నవంబర్ 18( ప్రజా జ్యోతి)**

లింగాయపల్లి గ్రామంలో పిఏసిఏస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఏస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు సన్న రకం వరి ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అదనంగా ప్రభుత్వం అందజేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,పిఏసిఏస్ డైరెక్టర్లు సత్యనారాయణ రెడ్డి,బాలస్వామి, సీఈవో ఆశన్న,ఖాజా, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, చెన్నయ్య,సురేష్, రైతులు పాల్గొన్నారు

# నూతన నర్సింగ్ కాలేజ్ కి మరణించిన విద్యార్థుల పేర్లు పెట్టాలి

## మనీషా,మహేశ్వరి పేర్లు పెట్టాలి అని డాక్టర్ ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు



**గద్వాల (ప్రజా జ్యోతి) నవంబర్ 18:**

త్వరలో గద్వాల్ జిల్లాలో ప్రారంభం కానున్న ప్రభుత్వ నర్సింగ్ కాలేజి కొత్త బిల్డింగ్ కి మనీషా మరియు మహేశ్వరి పేర్లు పెట్టాలి అని సామాజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు.గద్వాల ప్రభుత్వ నర్సింగ్ కాలేజ్ లో చదువుతూ ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన నర్సింగ్ విద్యార్థినులు మనీషా మరో మహేశ్వరి లు మనకు ఎప్పుడు గుర్తు ఉండాలని తెలిపారు.ఇట్టి విషయంపై జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మి నారాయణను కలిసి వినతి పత్రం సమర్పించారు.నర్సింగ్ విద్యను అభ్యసించి ఎందరో రోగుల ప్రాణాలు కాపాడాల్సిన వారి ఇద్దరూ ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించడం దురదృష్టకరమైన విషయమని.నర్సింగ్ కాలేజ్ లో లైబ్రెరీ కి లేదా హాస్టల్ కి వీరి ఇద్దరు పేర్లు పెట్టడం వల్ల వారిని చిరకాలం మనం గుర్తించుకున్నవాళ్లం అవుతామని డాక్టర్ ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలుకు ప్రణాళికను సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల నవంబర్ 18(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలుకు ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు పీఎం ధన్ ధాన్య కృషి యోజన కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ,పశు సంవర్ధక శాఖ,పాడి పరిశ్రమ,మత్స్య, ఆర్టికల్చర్,జిల్లా సహకార సంస్థ అధికారులతో ఆయా శాఖలలో కొనసాగుతున్న ప్రస్తుత అభివృద్ధి పనులు,పథకాల అమలు గురించి అధికారులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయం,అనుబంధ రంగాల్లో రైతులు సాంకేతికతను వినియోగిస్తూ మెరుగైన ఆదాయాన్ని పొందేందుకు ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన లక్ష్యమని తెలిపారు.జిల్లాలో ఆ పథకం అమలుకు సంబంధిత శాఖల అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. వ్యవసాయానికి సంబంధించిన కిసాన్ సమ్మాన్ నిధి,కిసాన్ క్రెడిట్ కార్డ్,సహజ మరియు సేంద్రీయ వ్యవసాయం,వ్యవసాయ యంత్రాలు తదితర పథకాల సహాయంతో రైతుల ఆదాయం, పంట ఉత్పాదకత,సుస్థిర వ్యవసాయం మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అన్నారు.రైతు ఉత్పత్తి దారుల సంస్థలను ఏర్పాటు చేయడం ద్వారా ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలుకు దోహద పడుతుందని తెలిపారు.ఉద్యానవనం శాఖ 2,సహకార శాఖ 2,డీఆర్డీఏ 1రైతు ఉత్పత్తి దారుల సంస్థలను ఏర్పాటుచేసి వారికి రుణం మంజూరు చేసి, ఆ రుణం ద్వారా వ్యవసాయ పరికరాలు కొనుగోలు చేయించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.సాయిల్ హెల్త్ కార్డ్స్ ఉన్న రైతులకు వాటి ఉపయోగాలు వివరించి,సరైన వినియోగంపై శిక్షణ ఇచ్చి గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు కిసాన్ విజ్ఞాన్ కేంద్రం,వ్యవసాయ శాఖల సమన్వయంతో నిర్వహించాలని సూచించారు.రైతులు తినగల నూనె పంటలు మరియు ఆయిల్ పామ్ వ్యవసాయం చేసేలా ప్రోత్సహించాలని ఉద్యాన శాఖకు సూచించారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ద్వారా కొత్త ధాన్య నిల్వ యూనిట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కో ఆపరేటివ్ అధికారులకు ఆదేశించారు. మత్స్యశాస్త్ర శాఖకు సంబంధిత ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన,ప్రధానమంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి సహ-యోజన, కిసన్ క్రెడిట్ కార్డు అంశాలను పూర్తి వివరాలతో యాక్షన్ ప్లాన్ ను సమర్పించాలని ఆదేశించారు.పశు సంరక్షణలో పీపీఆర్, ఎఫ్ఎండీ,బ్రూసెల్లా వంటి రోగాలను నిరోధించడం, పాలు,జెనిటిక్ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, శిక్షణ,ఆర్థిక మద్దతు ద్వారా రైతుల ఆదాయం పెంపును సాధించడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని పశు సంవర్ధకశాఖ అధికారికీ ఆదేశించారు. ప్రధానమంత్రి ధన-ధాన్య కృషి యోజన ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ స్కీమ్ కింద 45 యూనిట్లను గుర్తించి, ఇండస్ట్రీస్,డీఆర్డీఏ సమన్వయంతో వాటిని గ్రౌండింగ్ చేయాలన్నారు.ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్,అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసులు,ఏడిఏ సంగీతలక్ష్మి,మార్కెటింగ్ అధికారిని పుష్పమ్మ,ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్, ఎల్డిఎం శ్రీనివాసరావు, మత్స్యశాఖ అధికారిని షకీలాబాను, కోపరేటివ్ అధికారి శ్రీనివాసులు, పశుసంవర్ధక అధికారి వెంకటేశ్వర్లు, నీటి పారుదలశాఖ అధికారి శ్రీనివాసులు,కేవీకే శాస్త్రవేత్త సురేష్, నాబార్డ్ డియం మనోహర్ రెడ్డి,ఇతర శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్‌లో జరగబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి



**చిన్నంబావి అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) రిపోర్టర్** చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పర్యటించిన గంగపుత్ర సంఘం సభ్యులు ప్రపంచ మత్స్యకార దినోత్సవ సందర్భంగా ఈనెల 21-11-2025 శుక్రవారం నాడు కొల్లాపూర్ పట్టణంలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ చిన్నంబావి మండలంలోని వివిధ గ్రామాల సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది గోవర్ధనగిరి వెలగొండ బెక్కెం అమ్మాయి పల్లి పెద్ద మారుర్ కొప్పునూర్ వెల్లటూరు అయ్యవారిపల్లి కాలూరు చెల్లెపాడు వెంకటంపల్లి గ్రామాల్లో పర్యటించిన మత్స్యకార సహకార సంఘాల సభ్యులతో సమావేశమై ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ఉత్సవాలు జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఈ యొక్క సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయా గ్రామాల సహకార సంఘాల సభ్యుల ను కలవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంగణ మోని ఆంజనేయులు, పెద్దకొత్తపల్లి మండలం ప్రధాన కార్యదర్శి పెబ్బేటి కృష్ణయ్య,సింగిల్ విండో మాజీ చైర్మన్ కొల్లాపూర్ భయ్యా వెంకటస్వామి, తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కోపరేటివ్ ప్రధాన కార్యదర్శి భాషా మోని సైదులు, నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు శీను, కొల్లాపూర్ మండలం అధ్యక్షులు నర్సాయిపల్లి సొసైటీ అధ్యక్షులు నాగరాజు, నర్సాయిపల్లి కొమ్మల ఆంజనేయులు, జిల్లా మత్స్యకారులు చిన్నంబావి మండల అధ్యక్షులు వెల్లటూరు పల్లె మద్దిలేటి, అమ్మాయి పల్లి కోళ్ల ఆంజనేయులు. కొప్పునూర్ అధ్యక్షులు తెలుగు మధు,ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించడం జరిగిందన్నారు వివిధ గ్రామ మత్స్యకారులు సహకార సంఘాల సభ్యులు పాల్గొన్నరు